లంక కామేశ్వరరావు, పి. సూరిబాబు జాయింట్ ప్రొడక్షన్.

# "భక్త తులసిదాస్"

## నటకులు

రఘురామయ్య
అద్దంకి
మాధవపెద్ది
సూరిబాబు
వంగర సుబ్బయ్య
భీమారావు
నాగలింగం
మోదుకూరి
గోపాలరావు డి.
గోపాలరావు యం.
కృష్ణమూర్తి పి.
బ్రహ్మయ్య
సుబ్రహ్మణ్యం

రాజేశ్వరి
రాజరత్నం బెజవాడ
రాజరత్నం కాకినాడ
సరసీరుహం
గంగారత్నం
వరలక్ష్మి
అంజనిబాయి

ఇంకా అనేకమంది

# "భక్త తులసీదాస్"

## కథాసంగ్రహము.

తన కుమారుడైన తులసీరాం తాను చేస్తున్న రామనామ సంకీర్తనలో పాల్గొనకుండుట జూచి, ఆత్మారాం ఖేదపడుతూ కుమారుని చూడను గోరి తనభార్య సునీతికి కోడలు మమతను విచారిస్తాడు. యింతలో వల్లికయను వేశ్య తన కూతురగు మల్లికను వెంట నిడుకుని కొంతసిబ్బందితో వచ్చి ఆత్మారాంను దూషిస్తూ, తన కూతురికి తులసిరాం అల్లిక అయి దాని జీవితమును పాడు చేసినాడని గోల చేయగా, ఆత్మారాం తన గౌరవమును కాపాడుకొనుటకు వల్లికకు కొంత పారితోషిక మిచ్చి సాగనంపుతాడు.

తండ్రి మందలింపులచే తులసీరాం తన దుర్వృత్తిని మాని, తన ప్రేమను భార్య మమతమీదకు మరలించి, యెల్లప్పుడు ప్రేమ సల్లాపములతో తన ఉద్యోగ ధర్మమునుకూడ మరచిపోయి విషయలోలుడై ఉంటాడు. తండ్రి బలవంతము పయిన, రాజాజ్ఞను శిరసావహించి, జమాబందీకి కాశీరాంను తీసుకువెళుతాడు. కాని, మనస్సంతయూ తన భార్యమీదనే నిరంతరము లగ్నమగుటచేత, తన ఉద్యోగ ధర్మమును నిర్లక్ష్యము చేసి జమాబందీ పూర్తి కాకుండానే యింటికి మరలివస్తాడు. యీలోగా మమత తల్లికి జబ్బుచేసినట్టు వార్త రాగా, మమత అత్తమామల ఆజ్ఞ ప్రకారం పుట్టింటికి వెళుతుంది. మమత యింటిదగ్గిర లేనందుకు తులసీరాం తలితండ్రులను కసరికొని అత్తగారియింటికి అర్ధరాత్రివేళ వారు వలదనుచుండగానే బయలుదేరిపోతాడు. తులసీరాంను మోసము చేయుటకు ప్రయత్నము చేస్తున్న దుష్టుడు కాసీరాం తన మనోరథము ఈడేరినందుకు సంతోషించి రాజుతో తులసిరాంపయిన లేనిపోని కొండెములు

చెప్పి అతని ఉద్యోగమును తాను సంపాదించుకుంటాడు. ఇంతలోగా తులసీరాంపయిన బెంగపెట్టుకున్న ఆత్మారాం కృశించి మనోవ్యాధితో మరణిస్తాడు. ఆ సమయములో మమతతోకూడా తులసీరాం యింటికి తిరిగి వచ్చి తండ్రి మరణించుట చూచి చాలా దుఃఖిస్తాడు. ఇదే సమయములో తులసీరాం ఉద్యోగము బర్తరఫ్ అయినట్లు ఉత్తర్వు జారీ అవుతవి. తండ్రి మరణము — ఉద్యోగము పోవుట — యీ రెంటితో తులసీదాసు విరక్తిచెంది యిల్లువీడి పరారీ అవుతాడు. తులసీరాంకు యీ కష్టములు కల్పించి అతని ఉద్యోగమును తాను పొందిన కాసీరాం జమాబందీ దస్త్రు అపహరించి ఆనేరమును తులసిరాంపయిన మోపి అతని యింటిని జప్తు చేయుటకు ఏర్పాటు చేస్తాడు. యీ చిక్కులలో తల్లడిల్లుతున్న మమత, సునీతుల వద్దకు కాసిరాం వచ్చి ఆత్మబంధువులాగ తనయింటికి వాళ్ని ఆహ్వానించి వాళ్ని వంచిస్తాడు. యీ విషయము తెలుసుకుని కాసిరాం ఉంపుడుకత్తె చపల కాసిరాంను దండిస్తుంది. సునీతి, మమత అక్కడ నుంచి తులసిరాంను వెదుకుతూ బయలుదేరి పోతారు.

ఇల్లు విడచిన తులసిరాం కొండలు కోనలు దాటి కుంగి, కృశించి రామనామ కీర్తన చేస్తూ పోతుండగా రామనామశ్రవణముచే ఒక వృక్షము బద్దలయి త్రిజడ అను స్త్రీగా మారి తన శాపవృత్తాంతము చెపుతూ తులసిరాంకు ముందుమార్గము చూపుతుంది. ఆనలవాతో తులసిరాం శర్మిష్ఠను సందర్శించి, తన సపర్యలచేత హనుమంతుని మనస్సు కరగించి, తారకమంత్రమును పొందుతాడు. హనుమంతుని ఉపదేశానంతరము తులసిరాం కాశీ పట్టణము చేరి అక్కడ రామాయణము వ్రాసి, రామనామ ప్రచారము చేయుచుండగా, కాలనాథ్ అనే రాజగురువుచే అనేక విషమపరీక్షల పొంది అనేక కష్టములకు గురి అయి తుదకు "తులసీదాస్" అను భక్తుడుగా మారి భగవత్ సాక్షాత్కారమును పొంది, తనతోపాటు యితర భక్తులను, తనభార్యను, తల్లిని, కాలనాథ్ ప్రభృతులను తరింపజేసిన పరమోత్కృష్ట పవిత్రగాథను వెండితెరపై చూచి ఆనందించండి.

# "భక్త తులసీదాసు"

## పాటలు

ఆత్మారాం: భజరే శ్రీరామం మానస
త్యజరే దుష్కామం మానస భజరే॥
అజరుద్రామర సన్నుతనామం
అజరామర దివ్యామృతనామం
వృజినవిరామం తారకనామం
సజల జలధర శ్యామం రామం భజరే॥
మధురమధుర ప్రణవాక్షరభరితం
మానవధర్మ నిదర్శనచరితం
వాల్మీకి మహాకవి ప్రణీతం
రామాయణ భవతారణగీతం భజరే॥
మంగళం కోసలేంద్రాయ
మహనీయ గుణాత్మనే
చక్రవర్తి తనూజాయ
సార్వభౌమాయ మంగళం.

మమత, తులసి

తులసి : పాలవెల్లి వీచి ప్రియురాలి వలపుదోఁబూచి
మేలిముసుగు మబ్బులోన మెఱపుతీగ నామమత॥

మమత : తావలచినదే రంభ [పా
తా మునిగినదే గంగ
మనసుచేదు మాటసాదు
మగలనమ్మరాదు మగవారి నమ్మరాదు

తులసి : గువ్వలకీ దాంపత్యము
ఎవరు నేర్పినారో

మమత : బ్రతికినంతకాలము తమ
జతకుమారు మరుపులేరు

తులసి : ప్రేమమయము జగతీ

మమత : అనురాగమయము ప్రకృతీ॥

మమత, తులసి

మమత : ఇల్లాలిజన్మమే ధన్యము
మగనాలిజీవితమే గణ్యము ఇల్లా॥
మనసులు కలసినవరుడు
వలచి వలపించే వలరాజు
కులశీల వయోగుణ విద్యానిధి
లలితమూర్తి పతి లభియించిన ఇల్లా॥

ులసి : మగవానిజన్మమే ధన్యము
ఇలు లేనిజీవితమె గణ్యము
మమతవంటి కుల సతి
లభియించినవాని జన్మమే ధన్యము గణ్యము మ॥

త్మారాం : శ్లోకం.
అహం హి సీతాం రాజ్యంచ ప్రాణాన్ ఇష్టాన్ ధనానిచ
హృష్టో భ్రాత్రేస్వయం దద్యాం భరతాయ అప్రచోదితః
కిం పునర్మనుజేంద్రేణ స్వయం పిత్రాప్రచోదితః
తవచప్రియ కామార్థం ప్రతిజ్ఞా మనుపాలయన్.

లేరా : లేరా......లేరా...
జ్ఞానభాను డుదయించెను లేరా
జన్మతరించే సాధన కనరా
ఐహిక సుఖమిది క్షణికమురా
మోహాంధతలో మునుగకురా
భజరే శ్రీరామం।

: కృపమాలితివా నా నెపమేమి రఘురామా కృ॥
కోరనోములు నోచితినా నాదురితంబీగతి పూచినదా
మరచితివా సీతా విరహము
కరుణాశరధే దాశరధె కృ॥

సతిపతులకు ఎడబాటా
నాగతి నీమతికీ ఒడబాటా
తగునా నన్నిటు తెగనాడెదవా
మమతకు ఇది గుణపాఠమా
విడనాడితివా విడనాడితివా విడనాడితివా ॥

సన్యాసి, శర్మిష్ఠ

సన్యాసి: రామ భజనమే జీవా
పరంధామునిచేరే త్రోవా రామ।

శర్మిష్ఠ: కాయము సతమని నమ్మకురా
ఇది గంగదారి నడిదీవిరా
కాలవాహినింబడి ఏనాడో
కలసిపోవురా నడిసంద్రాన రామ।

సన్యాసి: ఆశలతో అల్లాడకురా
మోసమురా పై మెరుగులురా
కామసేవయే ఘోరనరకమురా
రామసేవయే కైవల్యమురా రామ।

శర్మిష్ఠ: నరజన్మము మరి దొరకదురా
భవతరణమునకు తరుణమురా
కరముల కలిమే రామసేవరా
రామగీతియే బ్రహ్మానందము

ఆనందం బ్రహ్మానందమురా
శ్రీ రఘునందన సీతారాం
సీతావల్లభ జేజేరాం
దశరథనందన జేజేరాం
దానవభంజన జేజేరాం ।

## పద్యం

### హనుమంతుడు

మును వాల్మీకిరచించె నారదువరంబుగాంచి రామాయణం
బును గీర్వాణమునన్ కవిత్వకళయే ముఖ్యంబుగా దానినీ
తను వాదింపుము భక్తితత్వమును కావ్యప్రౌఢిమ గూర్చి నీ
గానబుంబల్కులలో సరస్వతి సదాకుల్కన్ గళాలాస్యముల్.

### కాలానాథ్ శిష్యులు

శంభో మహాదేవ శంకరవిరూపాక్ష
అంభోజ భవనుత పదాంభోరుహ నటేశ    శంభో ॥
గంగాజటాఝూట తారావతికిరీట
భృంగీత సంగీత భంగీ నిరాఘాట    శంభో ॥
ఖం ఖం గజాసుభంజన కంఠేకాల నిరంజన
ఖేం ఖేం జయ శంఖారవ
ఓంకార కళాస్వరూప ఓం ఓం ఓం.    శంభో ॥

తులసి :

శ్రీరామచంద్ర కృపాళు భజో

మనహారణ భవ భయదారుణం శ్రీ ।

నవకంజలోచన కంజముఖకరకంజ పదకంజారుణం

రామనామభజో శ్రీరామనామభజో శ్రీ ।

కందర్ప అగణిత అమితఛబి నవనీల నీరదసుందరం

ఆజానుభుజ శరచాపధర సంగ్రామజిత ఖరదూషణం॥ రామ।

భజో...భజు దీనబంధు దినేశ దానవదైత్య వంశనికందను

శిరముకుటకుండల తిలక చారు ఉదారు అంగవిభూషణం

రామనామ భజో ॥

తులసి :

శ్యామగౌర్ సుందరదో భాయీ

విశ్వామిత్ర మహానిధిపాయి

అరుణనయన ఉరబాహు విశాలా

నీలజలజతను శ్యామతమాలా

రామరామ రఘురామ ॥

చలేజాతముని దీన్హదిఖాయీ

సునితాటకా క్రోధ కరిధాయీ

ఏక్ హి బాణ ప్రాణహరి లీన్హా

దీనజాని తెహి నిజపద దీన్హా రామ।

ఆశ్రమ ఏకీదీఖ్ మగ్ మాహీఁ
ఖగమృగ జీవజంతు తహఁనాహీఁ
గౌతమనారీ శాపవశ
ఉపలదేహ ధరిధీర్
పరశత పదపావన్ శోకన్ శావన్
ప్రకటభయీా తప పుంజసహీఁ
దేఖత రఘునాయక జనసుఖదాయక
సన్ముఖహోయి కరజోరిరహి రామ ||

హర్షి చలేముని బృందసహాయా
బేగి విదేహ నగర నియరాయా
ప్రభుదోఉఖండ చాప మహిడారె
దేఖిలోగ్ సబ్ భయే సుఖారే రామ ।

సోహత జనుజుగ జలజసనాలా
శశిహీన భీతదేత జయమాలా
గావహి ఛబి అవలోకి సహేలి
సియ జయమాల రామ ఉరమేలి రామ ।

నృత్యగీతం

ఎంత చక్కనిలేడి
దానికొనితెమ్మా ఎటులేని నాథా ఎంత ।

తులసి :

శ్రీరామచంద్ర కృపాళు భజో
మనహారణ భవ భయదారుణం శ్రీ ॥

నవకంజలోచన కంజముఖకరకంజ పదకంజారుణం
రామనామభజో శ్రీరామనామభజో శ్రీ ॥

కందర్ప అగణిత అమితఛబి నవనీల నీరదసుందరం
ఆజానుభుజ శరచాపధర సంగ్రామజిత ఖరదూషణం॥ రామ॥
భజో...భజు దీనబంధు దినేశ దానవదైత్య వంశనికందను
శిరముకుటకుండల తిలక చారు ఉదారు అంగవిభూషణం
రామనామ భజో ॥

తులసి :

శ్యామగౌర్ సుందరదో భాయీ
విశ్వామిత్ర మహానిధిపాయి
అరుణనయన ఉరబాహు విశాలా
నీలజలజతను శ్యామతమాలా
రామరామ రఘురామ ॥

చలేజాత ముని దీన్హ దిఖాయీ
సునితాటకా క్రోధ కరిధాయీ
ఏక్ హి బాణ ప్రాణహరి లీన్హా
దీనజాని తెహి నిజపద దీన్హా రామ ।

ఆ|శమ ఏకీదీఖ్ మగ్ మాహీం
ఖగమృగ జీవజంతు తహాఁనాహీం
గౌతమనారీ శావవశ
ఉపలదేహ ధరిథీర్
పరశత పదపావన్ శోకన్ శావన్
ప్రకటభయీా తప పుంజసహీం
దేఖత రఘునాయక జనసుఖదాయక
సన్ముఖహోయి కరజోరిరహి రామ ॥

హర్షి చలేముని బృందసహాయా
బేగి విదేహ నగర నియరాయా
ప్రభుదోఉఖండ చావ మహిండారె
దేఖిలోగ్ సబ్ భయే సుఖారే రామ ॥

సోహాత జనుజుగ జలజసనాలా
శశిహిస భీతదేత జయమాలా
గావహి ఛబి అవలోకి సహేలి
సియ జయమాల రామ ఉరమేలి రామ ॥

నృత్యగీతం

ఎంత చక్కనిలేడి
దానికొనితెమ్మా ఎటులేని నాథా ఎంత ॥

రాముడు : మాయామృగమో ఏమో
పై మెరుగులకే భ్రమియింపకుమా

సీత : అవగుణమా ఈరుచిరాకృతికీ
అనుమానములేలా తేలేరా

హా ! లక్ష్మణా !

సీత : మీ అన్నగారి ఆర్తారావంబది
విన్నకుందు వేమీ-పో-పో-లక్ష్మణా

లక్ష్మ : వీరాగ్రణి మా అన్నకే భయము

సీతా : హా రాదక పో-పో-దుర్మతీ !

రావణ : భవతీ-భిక్షాం దేహి సీతే
అవని సుతే మాంత్రాహి

సీతా : రామా ! లక్ష్మణా !

శర్మిష్ఠ

సీతామన్ విచారకర్ నానా
మధురవచనబోలే హనుమానా
రామదూతమై మాతు జానకీ
సత్య శపథ కరుణా నిధానకీ
యహీ ముద్రికా మాతుమై ఆనీ
దీన్హ రామ తుమ్ కహు సహిదానీ

అబ్ హి మాతుమైజాఉలేవాయీా
ప్రభు ఆయసు నహీ రామ దుహాయీా
కఛుక దివస జననీ ధరు ధీరా
కపినసహిత ఏహై రఘువీరా          రామ ।

తబ్ లగిలే ఆయే హనుమానా
అనుజదేఖ ప్రభు అతి దుఃఖమానా
రఘుపతిచరణ సరోజ శిర
నాయఉ ఆయి సుషేణ్
కహానామగిరి ఔషధి
జాహు పవనసుతలేన్
దేఖాశైలన జౌషధి చీన్హా
సాహస కపి ఉపారగిరి లీన్హా          రామ ।

ఆయిగయి హనుమాన్
జమి కరుణా మహా వీరరస్
హర్షి రామ భేంటే హనుమానా
అతి కృతజ్ఞ ప్రభు పరమసుజానా
తురతవైద్య తబ్ కీన్హా ఉపాయి
ఉఠ్ బైఠే ఉ లచ్ మన్ హర్షాయీా          రామ ॥

సన్యాసి :

మేఘనాధన మాయావిరచి
రథభడి గయా ఆకాశ్
వందిరామ పద కమలజుగ

చలే తురంత్ అనంత్

అంగద నీలమయంద నల

సంగ్ సుభట హనుమంత్

రామ అనుజ కహి రామ కహి

అసకహి ఛాండేసి ప్రాణ్

భయే క్రుద్ధ యుద్ధ విరుద్ధ రఘుపతి

తూణ సాయకక సమసే

కోదండధుని అతి చండసుని

మనుజాద సబ్ మారుతగ్రసే

మందోదరీ ఉర కంపకంపిత

కమఠ భూభూధర్ త్రసే

చిక్కరహి దిగ్గజ దశనగహి

మహిదేఖి కౌతుక సురహాసే

కాటతహీ పునిభయే నవీనే

రామ బిహోరి భుజాసిర్ ఛీన్

ప్రభుబహుబార్ బాహు సిర్ హాయే

కటతఝటితి పుని నూతనభయే

సాయకఏక్ నాభి సర్ శోషా

అపరలగే సిర్ భుజకరిరోషా

తాసు తేజ ప్రవిసె ఉ ప్రభు ఆనన్


హార్షేదేఖి శంభు చతురానన్

జయధ్వని పూరి రహీనభఖండా

జయరఘువీర ప్రబల భుజదండా

మారుతసుతకే సంగ్ సిథావహు
సాదర జనక సుతాలే ఆవహు
సీతాప్రథమ అగ్ని మహోరాఖీ
ప్రకట కీన్హా చహా అంతరసాఖీ
జోమన కర్మ వచన ఉ రనూహిం
తజ రఘువీర ఆనగతి నాహి
త్రై కృశాను సబ్ కీ గతిజానా
మోకహుహోహు శ్రీఖండ సమానా రామ ॥

జనక సుతాసమేత రఘురాయీ
దేఖి సహర్షే ముని సముదాయీ
వేదమంత్ర తబ్ ద్విజన్హ ఉచ్చారే
సభసురముని జయ జయతి పుకారే
ప్రథమ తిలక వశిష్ట మునికీన్హా
పునిసబ్ విప్రన్హ ఆయసు దీన్హా
సుతవిలోకి హర్షీ మహాతారీ
బార్ బార్ ఆరతీ ఉ తారీ రామ ॥




కత్వం : ఆర్. ఎం. కృష్ణస్వామి

ప్రొడ్యూసర్సు :

. ఎం. కృష్ణస్వామి, ఎం. రాధాకృష్ణన్

- విజయ రిలీజ్.

ఫోటోగ్రఫీ :
జె. జి. విజయం.

ఆడియోగ్రఫీ :
యం. రాధాకృష్ణ & టి. యస్. రాజు.

ప్రాసెస్సింగ్ :
మోడక్.

ఎడిటింగ్ :
డి. దొరరాజు.

మాటలు, పాటలు :
బలిజేపల్లి.

హిందీ పాటలు :
పండిట్ చల్లా నరసింహశాస్త్రి.

సంగీతం :
బి. నరసింహారావు.

నృత్యం :
పి. కృష్ణమూర్తి, (కూచిపూడి)

సహాయ దర్శకులు :
డి. యోగానంద్.
డి. సి. యం. రావు.

ఆర్టు :
జి. ఆర్. కోటు.

దర్శకుడు :

# లంక సత్యం

స్టూడియో :

## ది మాడరన్ థియేటర్సు లిమిటెడ్, సేలం.

---

విడుదల : శ్రీ రాజరాజేశ్వరి నాట్యమండలి, ఫిలింస్
[illegible], రాయవేలు [illegible]